❖•❖•❖ 61 ❖•❖•❖

# అసాధ్యమైనదానిని ప్రయత్నించుట

*"మరునాడు అనగా సిద్ధపరచు దినమునకు మరుసటి దినమున ప్రధానయాజకులును పరిసయ్యులును పిలాతు నొద్దకు కూడి వచ్చి 'అయ్యా, ఆ వంచకుడు సజీవుడై యుండునప్పుడు – "మూడు దినములైన తరువాత నేను లేచెదన"ని చెప్పినది మాకు జ్ఞాపకమున్నది. కాబట్టి, మూడవ దినము వరకు సమాధిని భద్రముచేయ నాజ్ఞాపించుము, వాని శిష్యులు వచ్చి వానిని ఎత్తుకొనిపోయి, "ఆయన మృతులలో నుండి లేచెన"ని ప్రజలతో చెప్పుదురేమో, అప్పుడు మొదటి వంచన కంటే కడపటి వంచన మరి చెడ్డదై యుండునని చెప్పిరి. అందుకు పిలాతు – కావలివారున్నారుగదా మీరు వెళ్లి మీ చేతనైనంత మట్టుకు సమాధిని భద్రముచేయుడ'ని వారితో చెప్పెను. వారు వెళ్లి కావలివారిని కూడ ఉంచుకొని, రాతికి ముద్రవేసి సమాధిని భద్రముచేసిరి" (మత్తయి 27:62–66).*

యేసు దేహమునకు నారబట్టను చుట్టి సుగంధద్రవ్యములను పూసిన తరువాత, యోసేపు మరియు నీకొదేము ఆ దేహమును యోసేపు యొక్క సొంత సమాధిలో శుక్రవారం సాయంసంధ్యవేళప్పుడు పాతిపెట్టారు. వారు ద్వారమునకు అడ్డంగా ఒక పెద్ద రాయిని పొర్లించి సబ్బాతు దినమును మరియు పస్కాను ఆచరించుటకు ఇళ్లకు వెళ్లిపోయారు. ఈ ఇద్దరు యూదుల మహా సభ సభ్యులు వెళ్లిపోయిన తరువాత ఇద్దరు స్త్రీలు సమాధికి ఎదురుగా ఉండిపోయారని మత్తయి సూచించుచున్నాడు (మత్తయి 27:61). దుఃఖముఖులైన ఈ స్త్రీలు సమీపించుచుండిన సబ్బాతు దృష్ట్యా వారి ఇళ్లకు తిరిగి వెళ్లక మునుపు సమాధిని చూడగలిగినంత సేపు చూస్తూనే ఉండిపోయారు.

మరుసటి రోజు ఉదయం, సబ్బాతు దినమున, ప్రధానయాజకులు మరియు పరిసయ్యులు ప్రతినిధులు కొందరు పిలాతు నొద్దకు వెళ్లి సమాధికి కాపలాగా ప్రత్యేక కావలివారిని ఏర్పాటు చేయుమని పరోక్షంగా ఒత్తిడిచేశారు. ఆయన మూడవ దినమున లేచునని యేసు చెప్పాడని వారు వాదించారు. వారి ఒకే ఒక ఆందోళన వారి భావములలో కనబడుచున్నట్లు, సమాధి పగులగొట్టబడి, దేహము దొంగిలించబడి, ఆయన లేచాడని ఒక అబద్ధపు వదంతి ప్రజల్లోకి పాకిపోవచ్చుననునదై యుండినది. సువార్తల రచయితలలో మత్తయి ఒక్కడే ఈ ఉదంతాన్ని ఈ విధంగా పేర్కొంటున్నాడు:

> "మరునాడు, అనగా సిద్ధపరచు దినమునకు మరుసటి దినమున ప్రధానయాజకులును పరిసయ్యులును పిలాతు నొద్దకు కూడివచ్చి, అయ్యా, ఆ వంచకుడు సజీవుడై యుండినప్పుడు 'మూడు దినములైన తరువాత నేను లేచెదనని' చెప్పినది మాకు జ్ఞాపకమున్నది, కాబట్టి, మూడవ దినమువరకు సమాధిని భద్రముచేయ నాజ్ఞాపించుము; వాని శిష్యులు వచ్చి వానిని ఎత్తుకొనిపోయి. 'ఆయన మృతులలో నుండి లేచెనని' ప్రజలతో చెప్పుదురేమో, అప్పుడు మొదటి వంచనకంటె కడపటి వంచన మరి చెడ్డదై యుండునని చెప్పిరి" (మత్తయి 27:62–64).

పిలాతు ఏదో ఒక చర్య చేపట్టాలని భావించి వారికి యేసునుగూర్చి కొన్ని వాస్తవాలు, ముఖ్యంగా మూడవదినమున ఆయన మరలా లేచునని యేసు చెప్పిన విషయము,

జ్ఞాపకమున్నదని వారు ఆయనకు సరైన సమయంలో తెలియజెప్పారు. “ఈ దేవాలయమును పడగొట్టుడి, మూడు దినములలో దాని లేపుదును” (యోహాను 2:19) అని యేసు చెప్పిన మర్మపూరితమైన మాటలు వారి మనస్సులను అనేక మాసములుగా గాభరాపెట్టుచుండినందున దాని గూర్చి వారు అలోచిస్తూ ఉండవచ్చును. ఇంతేగాక, “యోనా మూడు రాత్రింబగళ్లు తిమింగలము కడుపులో ఏలాగుండెనో ఆలాగు మనుష్యకుమారుడు మూడు రాత్రింబగళ్లు భూగర్భములో ఉండును” (మత్తయి 12:40) అని చెప్పిన అసలు భావం పైకి వ్యక్తం కాకుండా నిగూఢంగా ఉండి వారిలో కోపతాపముతో కూడిన గొప్ప వైరమును చెలరేపిన మరొక విషయం గూర్చి కూడా వారు ఆలోచిస్తూ ఉండియుంటారు. యేసు ఆయన శిష్యులకు చాలాసార్లు తెలియజేసిన తన శ్రమలు సంబంధమైన ప్రవచనమును, ఆయన చంపబడుననియు మృతులలో నుండి మూడవ దినమున మరలా లేచుననియు ముందుగానే తెలిపిన వివరమును వారు బహుశ రెండో వ్యక్తుల నోట వినియుంటారు (మత్తయి 16:21; 17:22, 23; 20:18, 19; మార్కు 8:31; 9:31; లూకా 9:22; 18:31–33).

“మూడు దినములలో” లేదా “మూడవ దినమున” అను మాటలు ఈ యూదా నాయకుల మనస్సుల్లో ప్రతిధ్వనిస్తూ ఉండినవి. యేసునకు విరోధంగా ప్రారంభ దశల్లో మోపబడిన నిందల సందర్భములో, ఈ మాటలు పలుమార్లు పునరుక్తం చేశారు (మత్తయి 26:61; మార్కు 14:57–59). ఏదిఏమైనా, అబద్ధ సాక్షులు వారిచ్చిన సాక్ష్యములతో ఏకీభవించుటకు విఫలులైనప్పుడు వారు ఓటమిపాలయ్యారు. ఈ పదజాలము యేసుకు తీర్పు తీర్చుచుండినవారిని శక్తివంతముగా రెచ్చగొట్టినది మరియు వారికి తీరని నస పుట్టించినది. గనుక ఆయన సిలువమీద ఉన్నప్పుడు అది వారు ఆయనకు విరోధముగా పలికిన ఎత్తిపొడుపు మాటల్లో ఒకటయ్యింది (మత్తయి 27:40; మార్కు 15:29, 30); ఇంతేగాక, ఆయన మరణించిన తరువాత కూడా ఈ మాటలు వారి మనస్సుల వెంటబడి తరుముటకు సజీవంగా నిలిచియుండినవి (మత్తయి 27:63). యేసు శిష్యులు మర్చిపోయిన విషయాన్ని ఈ నాయకులు జ్ఞాపకముంచుకొన్నారు. వీరు భయంతో నిండిపోయియుండగా శిష్యులు నిరాశతో నిండిపోయారు.

ఈ పదజాలము కారణంగా, దేహము సబ్బాతు దినముగా భద్రంగా ఉంటుందని ప్రధానయాజకులును పరిసయ్యులును తెలిసికొనగలిగారు, ఏలయనగా యేసు మూడవ నాటికిగాని లేవడు. క్లిష్టమైన వ్యవధి సబ్బాతు దినమున సూర్యాస్తమయము మొదలుకొని ఆదివారం సందెవేళ వరకు గల ఇరువది నాలుగు గంటలకు పరిమితమై యుండునని కూడా వారు ఎరిగియుండిరి. ఈ వ్యవధి వారు సమాధిని కాపాడగలిగినంత భద్రముగా కాపాడవలసిన ముఖ్యమైన మూడవ రోజవుతుంది.

యేసు దేహము రోమా ప్రభుత్వాధికారుల చేతుల్లో ఉండియున్నట్లయితే యూదా నాయకులు యింతగా ఆందోళన చెందియుండెడివారు కాదు, కానీ యేసు దేహము అరిమతయియ యోసేపునకు అప్పగింపబడుటతో పరిస్థితంతా పూర్తిగా మారిపోయింది. వారి దేవాలయ బంట్రౌతులను కాపలగా నియమించుకొనుట వారికి అతి సులభమైన పరిష్కారమై యుండును (యోహాను 7:32; 18:3 పోల్చి చూడుము); ఏదిఏమైనా, సాయుధులైన రోమా సైనికులు కాపలాగా ఉండినట్లయితే అది వారికి యింకా సానుకూలమైనదై యుండును. ఈ లెక్కచొప్పున యిక ఏమి జరిగినా బాధ్యత అంతా మరొకసారి పిలాతు పైనే ఉండి

యుండును.

పిలాతు అదివరకే యూదుల చేత ఒకసారి ఆకతాయి ఆట ఆడించబడ్డాడు, నిర్బంధింపబడ్డాడు, మరియు అనుచితంగా ఉపయోగించుకొనబడ్డాడు, అయితే, వారు చట్టవిరుద్ధంగా కుమ్మక్కగుట ఆయన సహించుటకు ఏమాత్రమును ఇష్టపడుటలేదని స్పష్టమగుచున్నది. ఆయన వారి మనవినిబట్టియే మనుష్యకుమారునికి మరణశిక్ష విధించినప్పటి నుండి యూదుల విన్నపమును పిలాతు ఎదుర్కొనడం ఇది మూడవసారి. మొదటిసారి, ప్రధాన యాజకులు వచ్చి యేసు తలకుపైన వ్రాయబడియుండిన పైవిలాసములోని మాటల గూర్చి ఆక్షేపించారు (యోహాను 19:19-22). యేసు ఇద్దరు దొంగలతో సహా సిలువవేయబడిన ఆ రోజుదాటితే వారు సబ్బాతు దినములోనికి ప్రవేసిస్తారు గనుక నేరస్థులు మరణించునట్లు వారి కాళ్లు విరుగగొట్టబడవలెనని వారి తరువాతి మనవై యుండినది (యోహాను 19:31). ఇప్పుడు మూడవసారి, సమాధి యొద్ద సాయుధులైన కాపలా ఉంచబడవలెనని అడుగుటకు వారు వచ్చారు. వారు చేయుచుండిన మనవులతో పిలాతు విసుగెత్తి యుంటాడు. అప్పటికే ఆయన వారికి ఎంతో సహాయం చేశాడు. ఈసారి ఆయన, "కావలివారున్నారుగదా మీరు వెళ్లి మీ చేతనైనంత మట్టుకు సమాధిని భద్రము చేయుడి" అని ప్రత్యుత్తరమిచ్చాడు (మత్తయి 27:65, 66).

పిలాతు ఈ ఉత్తరువు జారీ చేసిన తరువాత, వారు సమాధి యొద్ద కాపలాగా ఉండుటకు వారి దేవాలయ బంట్రౌతులను పంపించారు. వారికి దేవాలయ బంట్రౌతులుండిరి గనుక వారు యేసును పట్టుకొనుటకు పంపినట్లే ఇప్పుడు కూడా పంపగలిగారు. ఈ విధంగా పిలాతు ముక్కుసూటిగా తిప్పికొట్టడంతో వారిని తన యొద్ద నుండి పంపివేసి యుండును, గనుక వారు వెళ్లి సమాధి కాపలా నిమిత్తము వారి స్వంత ఏర్పాటు సమాకూర్చుకొనవలసి వచ్చింది.

మానని గాయముల మచ్చలతో నిండియుండిన యేసు దేహము క్రొత్తగా తొలిపించుకొనబడిన సమాధిలో ఉంచబడిన తరువాత సహితము యూదా నాయకుల వైరము సమసిపోలేదు, ఆ నాటి శుక్రవారం సూర్యాస్తమయమునకు మునుపే మరణించినవారిని సిలువలమీదనుండి తీసివేయవలెనని యింత ఆందోళనను ప్రదర్శించినవారు ఇప్పుడు సబ్బాతు దినపు సందెవేళకు మునుపే సమాధియొద్ద కాపలా ఉంచబడవలెనని అదే ఆందోళనను కనుపర్చుచున్నారు.

వారి ముందు ఇన్ని రుజువులున్నా - లాజరు పునరుతానుడయ్యాడు, దాసుని తెగనరుకబడిన చెవి స్వస్థపరచబడింది, ఆయన మరణమునకు సంబంధించిన అధ్భుతములు సంభవించాయి - యింకను వారు సమాధిని భద్రంగా కాయుటకు, అవసరమైతే, యేసు పునరుత్థానమును ఆపుజేయుటకు స్థిరనిశ్చయంతో ఉన్నారు. సమాధికి కాపలా కాయుట జిబ్రాల్టర్‌పై పిల్లల ఆట తుపాకీతో దాడి చేయుట ఎలా ఎంతనిష్పలమో ఇది కూడా అంతేనని వారి మనస్సులకు స్ఫురించలేదని స్పష్టంగా తెలియుచున్నది.

*సమాధికి కాపలా సమయాన్ని వృథాచేసికొనుటయే ఎందుకనగా యేసు, దేవుని కూమారుడు.* ఆ సమాధిలో ఉన్నాడు వారు మనుష్యకుమారునికి విరుద్ధంగా పన్నాగము పన్నుచుండిరి అయితే వారు సన్నిహిత సహకారము కొరకు తమంతట తామే సర్వశక్తిమంతుడైన క్రీస్తు యొక్క శక్తికి వ్యతిరేకముగా పోరాడు వారి వరుసలోనికి వచ్చుచున్నారని వారికి

తెలియలేదు. ధరణిపై ఎంతటి దార్ఢ్యముగల ఏ శక్తియైనను ఆయన మృతులలో నుండి లేవకుండా ఆయనను ఆపుజేయలేదు. ఈ భువియందలి శక్తులన్నీ ఒక్కటైనా కూడ ఆయన పునరుత్థానముతో అవి జోక్యము కలిగించుకొనజాలవు.

ఆయన ఎప్పుడైనా అనుగ్రహించిన అత్యంత పేరు మోసిన సంకేతమేమనగా ఆయన సమాధిలో మూడు రోజులుండి ఆ తరువాత ఆయన మృత్యుంజయుడై లేచును (మత్తయి 12:38-40). సమాధికి ముద్రవేసి దానికి కాపలా కాయవలెనని యూదులు చేపట్టిన చర్య వారు ఆపుజేయవలెనని ఆశించుచుండిన యేసు దైవత్వము గూర్చిన సంకేతమును రూఢిపర్చుటకు త్వరలోనే సహాయపడుతుంది. సమాధి మాత్రమేగాక సమాధిలోని దేహము సహితము మానవులు కాపాడగలిగినంత భద్రముగా కాపాడబడునట్లు తగు జాగ్రత్తలు వహించుటకు వారు ఏ ఒక్క ప్రయత్నమునైనను విడిచిపెట్టకుండా చేయగలిగిన సకల ప్రయత్నాలు చేశారు. ఈ విషయంలో ఎటువంటి జోక్యమైనను కలుగజేసుకొనబడలేదని నిశ్చయము చేసికొనుటకు మానవులు చేయగలిగినదంతా చేశారు. సమాధికి అడ్డంగా పొర్లింపబడిన రాయికి ముద్రవేసిందివారే మరియు దానికి కాపలా పెట్టింది కూడ వారే. వారు ఈ పరిస్థితంతటినీ సమర్థవంతంగా వారి అదువులో ఉంచుకొన్నట్లనిపించింది; వారు క్రీస్తును చంపారు ఇప్పుడు ఆయన మృతుడుగానే ఉండిపోవునట్లు ధ్రువపర్చుకొన్నారు. ఏదిఏమైనా, ఐహికమైన ఏ అధికారముగాని శక్తిగాని యేసును సమాధిలోనే నిర్బంధించి యుంచజాలవు.

*సమాధికి కాపలా కాయుట సమయాన్ని వృథా చేసుకొన్నట్లే ఎందుచేతనంటే దేవుని వాగ్దానము సమాధి లోపల ఉన్నవాని చుట్టూర తిరుగుచూ ఉన్నది.* దేవుడు తన వాగ్దానములో ఒక దానిని నిలబెట్టుకొనకుండా ఆయనను ఎవరాపగలరు? దేవుని నిజాయితీని మించిన బలమైనదేదియును లేదు. భూమ్యాకాశములు గతించిపోవును కానీ ఆయన వాగ్దానములన్నీ నేరవేరువరకు అవి గతించవు (మతయి 24:35; మార్కు 13:31; లూకా 21:33).

సమాధి రాత్రంతా కాపలాకాయబడింది మరియు సుప్రభాత తొలి సంకేతాలు కొద్ది కొద్దిగా అగుపించుటకు మొదలుపెట్టునంతవరకు ఆ కాపలా కొనసాగింది. వారిని ఒక పెద్ద భూకంపం హడలగొట్టింది, వారితోపాటు నేలను మరియు సమాధిని సహితము కంపింపజేసింది. ఒక దూత అవరోహణమయ్యాడు. సమాధికి అడ్డంగా ఉంచబడిన రాతిని ప్రక్కకు దొర్లించాడు.

మనుష్యకుమారుడు తోటలో పట్టబడినప్పుడు ఆలయ బంట్రౌతులు ఆశ్చర్యంతో నేలకు ఒరిగిపోయారు (యోహాను 18:6). ఇప్పుడు వారు దూత సముఖంలో వారి బరిసెలను గట్టిగా పట్టుకొనుచుండగా భయసూచనతో పట్టుబడ్డారు. "అతనికి (దూతకు) భయపడుటవలన కావలివారు వణకి చచ్చినవారివలె నుండిరి" అని వాక్యభాగము చెప్పుచున్నది (మతయి 28:4). వారు వణకిపోయారు మరియు ప్రకంపించిపోయి ఆత్మనియంత్రణ అదుపుతప్పిన వారివలె నేలకు ఒరిగిపోయారు. దీనంతటిని చూచి వారిలో యింకా ఏమైనా సాహసముగాని శక్తిగాని మిగిలియుంటే దానంతటిని కూడగట్టుకొని పరుగెత్తగలిగినంత వేగంగా పారిపోయారు. వారు పరుగెత్తుకొని ప్రధానయాజకుల యొద్దకు వెళ్లి జరిగినదానంతటిని పూసగ్రుచ్చినట్లు వివరించారు. "కావలివారిలో కొందరు పట్టణములోనికి వచ్చి జరిగిన సంగతులన్నిటిని ప్రధాన యాజకులతో చెప్పిరి" అని మత్తయి వ్రాయుచున్నాడు (మత్తయి 28:11బి).

యుగములయందంతటను, యేసు పునరుత్థానము ఒక ప్రణాళిక ప్రాకారమైనదే. దేవుడు తన కుమారునికి ఒక వాగ్దానమిచ్చాడు, యేసు దానిని అంగీకరించాడు: "నా శరీరము కూడ సురక్షితముగా నివసించుచున్నది. ఎందుకనగా నీవు నా ఆత్మను పాతాళములో విడచిపెట్టవు; నీ పరిశుద్ధుని కుళ్లుపట్టనియ్యవు" (కీర్తనలు 16:9బి, 10). దేవుని నిత్య సంకల్పము అమలుచేయబడుచున్నది, ఏ మానవుడైనను, ఐహికమైనదైనను సాతాను సంబంధమైనదైనను ఏ శక్తియును అది అమలుచేయబడకుండా దానిని ఆపుచేయజాలవు. ఆయన పునరుత్థానము ఆయన దైవత్వమునకు చిట్టచివరి ధ్రువీకరణగాను ఆయన స్వాధికారంతో పలికిన పలుకులను ప్రమాణీకరించుచున్నదిగాను ఉండనైయుండినది. ఆ వాగ్దానము సమాధిలో ఉంచబడింది, అది నెరవేరకుండా ఏ ఆలయ బంట్రౌతైనను ఆపలేకపోయాడు.

*సమాధికి కాపలా కాయుట సమయాన్ని వృథాచేసికొన్నట్లే ఎందుచేతనంటే దేవుని అజేయమైన అధికారము శక్తి సమాధిలో ఉండిన దేహముపై నిలిచియుండినని!* బలహీనుడైన మానవ బంట్రౌతు పట్టుగల వాని పిడికిళ్లను సమస్త శక్తిని కలుగజేయు శక్తిని సమానంగా పైకెత్తుచుండెను. అట్లయినప్పటికిని, అల్పరూపియైన మానవుని మూర్ఖపు పేతువాదమును ఈ ఏర్పాటు చూపించుచున్నది. ఒక్కసారాలోచించండి: దేవునికి విరోధంగా పోట్లాడుటకు వాని సత్తువనంతటిని కూడగట్టుకొని తనను తాను సిద్ధం చేసికొన్నాడు.

యేసు మృతులలో నుండి లేచినప్పుడు, జరిగిన విషయమేమిటో బంట్రౌతులకు తెలియలేదు. దేవుని దూత యొక్క క్షణకాల చూపు పడగానే, బంట్రౌతు భయంతో కరి-గిపోయాడు. దేవునికి, తన వాక్కుతో భూమిని శూన్యములో వ్రేలాడజేసి అది దాని సరియైన కక్ష్యలో పరిభ్రమించునట్లు చేసినవానికి విరోధంగా పోరాడుటకు ఎవరు సాహసించగలరు?

సమాధి యొద్ద, దేవునికి వ్యతిరేకముగా పోరాడువారి వరుసలో తాను కూడ నిలిచియుండుటకు సిద్ధమౌతున్న అల్పుడైన ఒకని మనము చూడగలము. అక్కడ ఎటువంటి పోటీ లేదు. ఐగుప్తు ప్రయత్నించింది కానీ ఆ పోరాటం ఎప్పుడైన ప్రారంభం కాకమునుపే అది ఓటమిపాలయ్యింది – బబులోను, అష్షూరు, మరియు రోమా దేశములకు కూడ ఇదే గతి పట్టింది!

పునరుత్థానములో, బంట్రౌతులలోని ఏ ఒక్కడును ఒక బల్లెమును ఎత్తలేకపోయాడు. దూత వంక చూశారోలేదో, భయంచేత చతికిలబడి చచ్చిపోయినట్లు నేలపై కూలారు. "అతనికి (దూతకు) భయపడుటవలన కావలివారు వణకి చచ్చినవారివలె నుండిరి" (మత్తయి 28:4). సమాధికి కాపలా కాయవలెనని వారు చేయుచుండిన ప్రయత్నము, యూదులు వారు చేసిన ప్రయత్నము మూర్ఖపు ప్రయత్నమయ్యిందని కప్పిపుచ్చుటకు లంచాలిచ్చుచు వంచించుటకు పాల్పడాల్సిన పరిస్థితి ఏర్పడునంతటి అనర్థకమైన ఆపద అయ్యింది. మత్తయి ఇలా వ్రాస్తున్నాడు:

> వారు వెళ్లుచుండగా, కావలివారిలో కొందరు పట్టణములోనికి వచ్చి జరిగిన సంగతులన్నిటిని ప్రధాన యాజకులతో చెప్పిరి. కాబట్టి వారు పెద్దలతో కూడ వచ్చి ఆలోచనచేసి, ఆ సైనికులకు చాల ద్రవ్యమిచ్చి, "మేము నిద్రపోవుచుండగా 'అతని శిష్యులు రాత్రివేళ వచ్చి అతనిని ఎత్తికొనిపోయిరని' మీరు చెప్పుడి; ఇది అధిపతి చెవినిబడిన యెడల మేమతని సమ్మతిపరచి మీకేమియు తొందర కలుగకుండ చేతుమని చెప్పిరి." అప్పుడు వారు ఆ ద్రవ్యము తీసికొని

తమకు బోధింపబడిన ప్రకారము చేసిరి. ఈ మాట యూదులలో వ్యాపించి నేటివరకు ప్రసిద్ధమై యున్నది (మత్తయి 28:11-15).

సిలువ మరియు పునరుత్థానము లోకమును రెండు గుంపులుగా విభాగించును: విశ్వాసులు మరియు అవిశ్వాసులు. వారి ఆత్మాభిమానమును కాపాడుకొనుటకు చేయు ప్రయత్నములో పునరుత్థానమును నిరాకరించుచు ఏదో ఒక విధమైన వంచనతో కప్పిపుచ్చు మాటలకు చర్యలకు పాల్పడువారిని ఒప్పించునంతగా ఈ రుజువు ఒప్పిదమైనదిగాను సుస్పష్టముగాను ఉన్నది. సమాధి యొద్ద కాపలాదారులను పెట్టిన విషాదాంతము సత్యమును, ఉనికి కలిగియున్న అత్యంత యథార్థమైన సత్యమును ఎదుర్కొనుచు, దానిని నిరాకరించుట యేగాక, ఇతరులు సహితము దానిని కాదనునట్లు లంచములివ్వాల్సి వచ్చినంతటి ఘోర విషాదాంతమయ్యింది!

❖◆❖◆❖

*మన ప్రభువు యొక్క పునరుత్థానము వలన కలిగిన గొప్ప రూపాంతరము వేకువజామున, తొలి సంజ తొంగి చూడక మునుపే, తటస్థించి యుండవచ్చును, కానీ అప్పటికి యింకా చీకటిగానే ఉండినది. "ఆదివారము తెల్లవారినప్పుడు యేసు లేచి, ..." అని మార్కు మామూలుగా చెప్పుచున్నాడు (మార్కు 16:9). ఈ మార్పును ఎవరును చూడలేదు సరికదా సమాధి లోపల ఏమి సంభవించినదో కానలేదు; జరిగిన ప్రక్రియను చెప్పగలుగునట్లు ఆయన లేచుట చూచుటకు అక్కడ ఏ మానవుడుగాని దూతగాని లేకుండిరి. ఆయన దేహము నిర్వాణనిద్రలో నిలకడగా ఉన్నప్పుడు అక్కడ ఉంచబడిన రాతి పలకలో నుండి లేస్తూ ప్రభువు తన మానవ దేహముతో పునరుత్థానుడయ్యాడు. ఆయన దేవుని శక్తి చేత సజీవుడయ్యాడు, మరియు, దేహమునకు చుట్టబడియుండిన నారబట్ట వస్త్రమును సరైన క్రమములో ఉంచిన తరువాత, ఆయన సమాధికి అడ్డంగా పొర్లించబడిన రాయి గుండా వెలుపలికి వచ్చాడు.*